ప్రజాశక్తి

గురువారం 15 జూన్ 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

ఎపిఇఎపి సెట్ పరీక్షా ఫలితాల్లో

అద్దంకి విద్యార్థినికి 8వ ర్యాంకు

ప్రజాశక్తి-అద్దంకి

బాపట్ల జిల్లా అద్దంకి మండలం కొంగపాడు గ్రామానికి చెందిన గుడిపూడి కీర్తి ఎపిఇఎపి సెట్ పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంకు సాధించింది. కీర్తి తెలంగాణా ఎంసెట్ ఫలితాల్లో 14వ ర్యాంకు, నీట్‌లో 323వ ర్యాంకు సాధించింది. ఆమె అద్దంకి పట్టణంలోని చైతన్య స్కూల్‌లో 8వ తరగతి వరకూ చదివింది. 9,10 తరగతులు గుంటూరులోని చైతన్య కళాశాలలో పూర్తి చేసింది. ఇంటర్మీడియట్ విజయవాడ గోశాలలో చదివి అత్యధిక మార్కులు సాది ంచింది. మెడిసిన్ విద్యను కొనసాగి స్తామని ఈ సందర్భంగా కీర్తి తెలిపింది. రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు సాధించిన కీర్తికి పలువురు అభినందనలు తెలిపారు.



గుడిపూడి కీర్తి

రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చు

కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రక్త దానంతో అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని కలెక్టర్ ఎఎస్. దినేష్ కుమార్ తెలిపారు. ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాస్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ స్వయంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ, యువత ఎంతో ఉత్సాహంతో ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనడం ▶ 2లో



రక్తదానం చేస్తున్న లెక్టర్ దినేష్ కుమార్

'అమ్మఒడి'కి అలజడి..

- **28న ఖాతాల్లో నగదు జమ**
- **అర్హుల జాబితాపై ఉత్కంఠ**

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అమ్మఒడి పథకంపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో అలజడి నెలకొంది. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28న విద్యార్థుల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయనుంది. తొలి ఏడాది రూ. 15,000, రెండో ఏడాది రూ. 14,000 చెల్లించిన విషయం విధితమే. గత ఏడాది మరో రూ.1000 తగ్గించి రూ.13,000 జమ చేసింది. ఈ ఏడాది ఎంత జమ చేయన ున్నారో తెలియాల్సి ఉంది. ప్రతి విద్యార్థికీ అమ్మఒడి అందజేస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటికి ఒక విద్యార్థిని పరిమితం చేశారు. ఆ తర్వాత క్రమ క్రమంగా నిబంధనలు అమలు చేస్తూ అర్హులను అనర్హులుగా ఈ పథకానికి దూరం చేస్తున్నారు. హాజరు శాతంతో పాటు ఆంక్షల మధ్య అమ్మఒడి ఎందరికి వస్తుందోననే సందేహాలు వెంటాడుతున్నాయి. ప్రస్తుతం జాబితాలు రూపొందించారు. ప్రభుత్వ ప్రకటనతో ఉత్కంఠ నెలకొంది.



గుదిబండలా నిబంధనలు..

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 56 మండలాల్లో కలిపి 2021-22కు గాను 2,09, 776 మందికి అమ్మఒడి వర్తించింది. విద్యా సంవత్సరంలో హాజరు నమోదు, బ్యాంకు అకౌంట్ అనుసంధానం వంటి అంశాలను తప్పనిసరి చేశారు. గతంలో బ్యాంకు ఐఎఫ్ఎస్‌సి కోడ్ మేరకు డబ్బును జమ చేసేవారు. గతేడాది నుంచి ఎన్‌పిసిఐకి కనెక్ట్ చేస్తేనే నగదు జమ అవుతుంది. తలి ్లదండ్రులకు ఎక్కువగా జీరో అకౌంట్, డ్వాక్రా, ఇతరత్రా అకౌంట్లు ఉన్నాయి. ఎక్కువ మంది మహిళలకు రెండు లేక మూడు అకౌంట్లు ఉండడంతో దేనికి ఆధార్, మొబైల్ నెంబర్ అనుసంధానంలో ఉందన్న విషయం చెప్పలేదు. ఏ అకౌంట్‌కు ఎన్‌సిపిఐకి కనెక్టివిటీ ఉందో తెలియక బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అమ్మఒడి 4వ సంవత్సరం జిల్లాలో ఎంతమంది ఖాతాలో జమ కానుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో తెలుసుకునేందుకు తల్లి దండ్రులు సచివాలయాలను సంప్ర దిస్తున్నారు.

8 అంశాలతో లబ్ధిదారుల ఎంపిక..

అమ్మఒడి అర్హతకు ప్రభుత్వం విధించిన ప్రమాణాలు సక్రమంగా ఉన్నాయా లేదా అనే అంశంతో పాటు మరో 8 గ్రీవెన్స్ అంశాలు పరిశీలించనున్నారు. 75 శాతం హాజరు, 300 యూనిట్ల లోపు కరెంట్ బిల్లు, కారు లేదా జీపు, పొలం పరిమితి, గ్రామీణ ప్రజల కుటుంబ ఆదాయం నెలకు రూ.10 వేలు, పట్టణాల్లో రూ.12 వేలు, మున్సిపాలిటీ పరిధిలో వెయ్యి చదరపు అడుగులకు మించి స్థలం ఉండకూడదనే నిబంధనలు ▶ 2లో


గుర్రపుడెక్క నివారణకు డ్రోన్లు

- **ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మందుల పిచికారీ**

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాపరిధిలోని కొమ్మమూరు కాలువ, ఇతర ప్రధాన పంట కాలువల్లో గుర్రపుడెక్క పేరుకుపోయింది. ప్రధాన డ్రైన్లు రొంపేరు, స్ట్రయిట్‌కట్‌లోనూ గుర్రపుడెక్క అల్లుకుపోయింది. గుర్రపుడెక్క కారణంగా రైతులు నష్టాలకు గురికావాల్సి వస్తుంది. గుర్రపుడెక్క వైరస్‌లా తక్కువ రోజుల్లోనే ఎక్కువ దూరం పాతుకుపోతుంది. కొద్దిపాటి నీరున్న అల్లుకుపోతూ పంట కాలువల్లో సాగునీటికి, మురుగు కాలువల్లో మురుగు నీటి పారుదలకు అడ్డుగా మారుతోంది. వరదల సమయంలో నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తుంది. దీంతో రైతులు ప్రతి ఏటా నష్టపోతున్నారు. గుర్రపుడెక్క ఆకు బాగా వెడల్పుగా ఉండటం, మొక్క అడుగు భాగం ఉబ్బెత్తుగా ఉండటంతో ఒక్క చిన్న మొక్క ఎక్కువ స్థలాన్ని ఆక్రమిస్తుంది. మొక్క కింద భాగంలో స్పాంజి మాదిరిగా ఉండి ఉబ్బెత్తుగా ఉన్న కాయలు నీటిని పీల్చి బరువెక్కుతాయి. దీంతో కాలువల్లో నీరు ముందుకు కదలడం లేదు. దీంతో పంట కాలువల్లో నీటి సరఫరాకు ఇబ్బందిగా మారుతోంది. దీంతో పంటలకు నీరు అందక రైతులు ఇక్కట్లకు గురవుతున్నారు. కాలువల్లో నీరు ఉండి కూడా పంటలకు నీరు చేరకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. నీరు ఉన్న చెరువుల్లో కూడా గుర్రపు డెక్క విపరీతంగా పెరుగు తుంది.

మురుగునీటి పారుదల శాఖ, జలవనరుల శాఖ అధికారులు గుర్రపు డెక్క, జమ్ము తొలగింపు కోసం నూతన పద్దతులు చేపట్టారు. డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి గుర్రపు డెక్క నిర్మూలన కోసం చర్యలు చేపడుతున్నారు. వెడల్పుగా ఉన్న కాలువల్లో మనుషుల ద్వారా తొలగించడం సాధ్యపడని చోట డ్రోన్ల ద్వారా రసాయనాలను పిచికారీ చేసి గుర్రపుడెక్క నివారణ చర్యలు చేపడుతున్నారు. డ్రోన్‌ల ద్వారా రసాయ నాలను చల్లి గుర్రపు డెక్క, జమ్ము ఎండి, కుళ్ళిపోయిన తర్వాత వాటిని సులభంగా తొలగిస్తున్నారు.



గుర్రపుడెక్కపై మందులు చల్లుతున్న డ్రోన్లు

గుర్రపు డెక్క తొలగింపునకు చర్యలు

డివి.సుబ్బారావు, డ్రైనేజీ డిఇ,చీరాల



రొంపేరు,చీరాలలోని కుందేరు డ్రైన్లలో పేరుకు పోయిన గుర్రపు డెక్క, జమ్ము తొలగిం పునకు చర్యలు చేపట్టాం. డ్రోన్ ద్వారా 10 లీటర్ల నీటిలో గ్లైసిన్ ద్రావణం 170 ఎంఎల్, 24డి అమినోసాల్ట్ 170 ఎంఎల్, గమ్ 25 ఎంఎల్ కలపి పిచికారీ చేసి డ్రోన్‌ల ద్వారా చల్లిస్తును రసాయనాన్ని చల్లిన వారం రోజుల్లో గుర్రపు డెక్క, జమ్ము ఎండి పోయి వీటి వేర్లు, కాయలు నీటిలో కుళ్లిపోతున్నాయి. తర్వాత కాలువల నుంచి వాటిని సులభంగా తొలగిస్తాం. డ్రోన్ల వినియోగంతో వేసవిలో కాలువల నుంచి గుర్రపు డెక్క, జమ్మును త్వరిత గతిన తొలగించే అవకాశం ఉంది.



గడప గడపకూలో మంత్రి సురేష్

పేదల సంక్షేమానికి కృషి

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మండల పరిధిలోని వీరభద్రాపురం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విప్లవాత్మకమైన నిర్ణయాలతో వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి పథకాలను విజయవంతం అమలు చేస్తున్న ఘనత సిఎం దేనని పేర్కొన్నారు. అమ్మఒడి, వైఎస్సార్ భరోసా, నేతన్న నేస్తం, కాపు నేస్తం, ఆసరా, చేయూత, విద్యాకానుక, వసతి దీవెన, విద్యా దీవెన,జెవికె కిట్లు తదితర పథకాలను ఆపకుండా పరిపాలన చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే అని చెప్పారు. పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, జడ్‌పి కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, వైస్ ఎంపిపి మందుల ఆదిశేషు, సర్పంచ్ ఆలేటి ఆశీర్వాదం, గంజివారిపల్లి సర్పంచి దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, వైస్ సర్పంచి ముటుకూరి అరుణ కుమారి, మాజీ సర్పంచ్‌లు దండా బాదర్‌రెడ్డి, అన్నపురెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు గుడిపాటి శ్రీనివాస్, మాచుపల్లి గురునాథం, పిఆర్ డిఇ సుబ్బారెడ్డి, తహాశీల్దారు రవీంద్రారెడ్డి, పిఆర్ ఎఇ మహాంకాళయ్య పాల్గొన్నారు.

'అమ్మఒడి'కి అలజడి

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయి. విద్యార్థి, తల్లి ఆధార్, జగనన్న విద్యాదీవెన పొందుతున్నారా, మ్యాపింగ్ నమోదు అయిందా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్లు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు లింకప్ ఉండాలన్న నియమం కూడా ఇబ్బందులకు గురి చేస్తోంది. అమ్మఒడి లబ్ధిదారుల జాబితా తయారీపై ఎప్పటికప్పుడు కసరత్తు తప్పడం లేదు. గతంలో పాఠశాలకు లాగిన్ ఇచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం సచివాలయాల్లోని వెల్ఫేర్ అసిస్టెంట్ల లాగిన్‌లకు తల్లిదండ్రులు సచివాలయాలను పంపించి విద్యార్థుల సమాచారాన్ని సరిచేయిస్తోంది.

పరిశీలన జరుగుతోంది

రమేష్, డిఇఒ, ఒంగోలు



జిల్లాలోని గ్రామ సచివాలయాలకు జాబితాలను పంపించాం. అమ్మఒడి అర్హుల జాబితా పరిశీలన ప్రక్రియ జరుగుతోంది. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఈ పరిశీలన సాగుతోంది. విద్యా సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో విద్యార్థులు పాఠశాలలు మారినప్పటికీ ఆందోళన చెందాల్సిన పనిలేదు. ప్రతి క్లయింట్‌కు ఐడి ఉంటుంది. అర్హులందరికీ అమ్మఒడి అందించేలా చర్యలు తీసుకుంటున్నాం.

రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చు

(మొదటి పేజీ తరువాయి)

సంతోషంగా ఉందన్నారు. రక్తదానంతో అనేక మంది జీవితాలలో వెలుగు నింపవచ్చన్నారు. ప్రమాదాల సమయంలో రక్తం అందక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఒంగోలులోని రెడ్‌క్రాస్‌లో రూ.2.50 కోట్లతో ఏర్పాటు చేసిన ఆధునిక బ్లడ్ బ్యాంక్ అందుబాటులో ఉందన్నారు. రిమ్స్‌లో బ్లడ్ సెల్స్ వేరు చేసే సౌకర్యం ఉందన్నారు. ఒంగోలు రెడ్ క్రాస్ అధ్యక్షుడు ప్రకాష్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ కార్యాలయంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన బ్లడ్ బ్యాంక్ అందుబాటులో ఉందన్నారు. త్వరలో దీన్ని రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ బాబూరావు, ఉపాస్ ఆసుపత్రి వైద్యులు, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ పి.ప్రకాశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



పర్చూరులో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఆమంచి

వైసీపీ నియోజకవర్గ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మించిన వైసిపి కార్యాలయాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. కార్యాలయంలో ఇక నుంచి నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానిని కృష్ణమోహన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కారంచేడు ఎంపిపి నీరుకట్టు వాసుబాబు, తోకల కృష్ణమోహన్, కుక్కపల్లి నాగేశ్వరరావు, ఎం రాఘవయ్య, కె అప్పారావు, తులసి నాగమణి, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

బాలలతో పనిచేయిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-సంతమాగులూరు

బాల కార్మికులతో పనులు చేయించే వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి తెలిపారు. బుధవారం సంతమాగులూరు ఐసిడిఎస్ కార్యాలయంలో, సంతమాగులూరు, బల్లికురవ మండలాలకు సంబంధించి సిడిపిఓ డి సుధ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పద్మావతి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. పద్మావతి మాట్లాడుతూ బాల కార్మిక వ్యతిరేక ప్రత్యేకమైన డ్రైవ్ ఈ నెల 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాలల కోసం కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి, జగనన్న విద్యా దీవెన, అమ్మ ఒడి, వసతి దీవెన లాంటి మంచి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. బాల కార్మికులను గుర్తించి వారిని పోలీసువారికి గాని, కార్మిక శాఖ వారికి గాని సమాచారం అందించాలన్నారు. లేదా 100కి, 1098కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. అలాగే బాల్యవివాహాలను అరికట్టి, బాల బాలికలకు మంచి భవిష్యత్తు అందించాలని అన్నారు. బాల్య వివాహాల నిరోధానికి ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమన్నారు. ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త



సంతమాగులూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సమావేశంలో మాట్లాడుతున్న పద్మావతి

సమయపాలన పాటించి, లబ్ధిదారులకు ఇచ్చే పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలన్నారు. ఎటువంటి అవకతవకలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సిఐ ప్రభాకర్, అంగన్‌వాడీ కార్యకర్తలకు దిశ యాప్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం డి మస్తాన్‌రావు, సూపర్‌వైజర్‌లు ప్రమీల, నాగరాజకుమారి, సలోమి, విజయ నిర్మల, సుష్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

బోటు ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నిజాంపట్నం



నిజాంపట్నం బోటు ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడిగా మోపిదేవి శ్రీనివాస రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం సాయంత్రం నిజాంపట్నంలో నిర్వహించిన సమావేశంలో ఆయనను బోటు యజమానులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మోపిదేవి శ్రీనివాసరావు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన బోటు ఓనర్స్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బోటు యజమానులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. నూతనంగా ఎన్నికైన మోపిదేవి శ్రీనివాసరావును వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్‌బాబు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, మండలంలోని బోటు యజమానులు, మత్స్యకారులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

హడావుడే తప్ప అమలు లేదు

మూడు సంవత్సరాలుగా కాలనీల కోసం ఎదురుచూపు

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల ప్రజలు మూడేళ్లుగా జగనన్న కాలనీల కోసం ఎదురు చూస్తున్నారు. గతంలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. లేఅవుట్ పేరుతో హడావుడి చేశారు. కాలనీలకు నిధులు మంజూరు చేయలేదు. దీంతో లబ్ధిదారులు ఎదురు చూపులు చూస్తున్నారు. గతంలో లబ్ధిదారుల ఎంపిక సక్రమంగా జరగలేదు. తొలుత రెవెన్యూ అధికారులు 18 పంచాయతీల పరిధిలో 742 మందిని లబ్ధిదారులుగా గుర్తించారు. తర్వాత ఆ సంఖ్య కాస్తా 603 మందికి కుదించారు. 2020 డిసెంబర్‌లో లేఅవుట్ నిర్మాణానికి శిలాఫలకాలు వేశారు. జన సమీకరణ హడాహుడితో చేశారు. ఆ తరువాత కాలనీల గురించి పట్టించుకోలేదు. పిసిపల్లి పంచాయతీలో సుమారు 50 మంది లబ్ధిదారులను గుర్తించి గ్రామానికి రెండు మీటర్ల దూరంలో ఇంటి స్థలాలను కేటాయించారు. అక్కడ గృహాలు నిర్మించుకొనేందుకు లబ్ధిదారులు ముందుకు రాలేదు. దీంతో మండల కార్యాలయ సముదాయాల వెనుక శ్మశాన వాటిక సమీపంలో స్థలాలు కేటాయించారు. అయితే దళితులు తమ శ్మశాన వాటిక సమీపంలో ఇంటి స్థలాలు ఇవ్వవద్దని మొరపెట్టుకున్నారు. పిసిపల్లిలో మూడు, నాలుగు చోట్ల ప్రభుత్వ భూములు ఖాళీగా ఉన్నాయి. కొందరు అక్రమ పట్టాలను పొంది ఇంటి నిర్మాణం చేపట్టినా ఎవరూ చర్యలు తీసుకోలేదు. చుట్టు ప్రక్కల ఖాళీ స్థలాలు ఉన్నప్పటికీ కొందరు అధికార పార్టీ అండదండలతో ఆక్రమించారు. ఆ స్థలాలను వెలుగులోకి తేలేదు. పేదల ఇంటి స్థలాల గురించి పట్టించుకోలేదు. మండలంలో 2020 నుంచి ఇప్పటి వరకూ ఒక్క లేఅవుట్‌లో కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదు. సొంత స్థలం ఉన్న వారు గృహాలు నిర్మించుకొనేందుకు ముందుకొచ్చినప్పటికీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు.



జగనన్న కాలనీల శిలాఫలకం

బొర్రయ్య కాలనీలో ఉద్రిక్తత

సొన పోరంబోకు భూమి ఆక్రమణను అడ్డుకున్న అధికార యంత్రాంగం ● ఇది ప్రభుత్వ స్థలమని హెచ్చరిక బోర్డు ఏర్పాటు



ఆక్రమణల తొలగింపును పరిశీలిస్తున్న పోలీసులు



ఆక్రమిత స్థలంలో ఏర్పాటు చేసిన బోర్డు

ప్రజాశక్తి-వేటపాలెం

సొన పోరంబోకు భూమి వివాదంలో ఉద్రిక్తత తలెత్తింది. సొన భూమిలో వేసిన గుడిసెను అధికార యంత్రాంగం బుధవారం తొలగించింది. ఈ సందర్భంగా స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సంఘటన మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ అమోదగిరిపట్నం బొర్రయ్యకాలనీలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. గత 18 రోజుల క్రితం సొన కింద ఉన్న పొలానికి చెందిన వ్యక్తి గుంటూరు మధుసూదనరావు సొన భూమి చుట్టూ కంచె వేసేందుకు ప్రయత్నించారు. ఈ విషయాన్ని గమనించిన కొంత మంది కాలనీ ప్రజలు అడ్డుకున్నారు. ఈ స్థలంలో గత 40 ఏళ్ల నుంచి తాము గేదెలు కట్టేసుకొని జీవిస్తున్నామని ఎండ్లూరి వాణి వాపోయింది. కాలనీ వాసులకు సపోర్టుగా చీరాల బహూజన సమాజ్‌వాది పార్టీ అధ్యక్షులు జి రవికుమార్ ఆధ్వర్యంలో మరి కొంతమంది నాయకులు నిరుపేదలకు న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులకు విన్నవించుకొన్నారు. అప్పటి నుంచి సొన భూమి వివాదం రోజుకో మలుపు తిరుగుతోంది. మధుసూదనరావు అనే వ్యక్తి వాగులు, సొనలు, కాలువలు, పోరంబోకు భూములు ఇలా దేనినీ వదలటం లేదు. కాపాడాల్సిన ప్రభుత్వ శాఖల అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ప్రభుత్వపరంగా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడవంతో ప్రజల్లో చులకనైపోతున్నారు. గత 15 రోజులు నుంచి మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ అమోదగిరిపట్నం బొర్రయ్య కాలనీలో స్థల వివాదం తలెత్తింది. నాయునిపల్లి రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ 9/1లో అరెకరం సొన పోరంబోకు భూమి ఉంది. ఈ భూమి చుట్టూ కంచె వేసేందుకు భూస్వామి హద్దు రాళ్లు దించారు. తమ స్వాధీనంలో 40 ఏళ్ల నుంచి ఉందని కాలనీ వాసులు కంచె వేయడానికి లేదని అడ్డుకొన్నారు. 2000 సంవత్సరంలో రైతులు పెట్టుకొన్న అర్జీని పరిశీలించి రెవెన్యూ అధికారులు సొనలకు ఇరువైపులా మొక్కలు పెట్టుకొని వాటి ద్వారా వచ్చే ఆదాయంతో సొనలు బాగుచేయించుకోవాలని, 19 బి ప్రకారం సొన పొడవు 220 చదరపు లింకులు, వెడల్పు 30 చదరపు లింకులకు పర్మిషన్ ఉందని ఆ ప్రాంత రైతులు చెబుతున్నారు. చట్టపరంగా తమకు న్యాయం చేయాలని స్థానిక సచివాలయం, తహశీల్దారుకు, పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రాలు అందించారు. క్షేత్రస్థాయిలో సమస్యను గురించి తెలుసుకోవడానికి మండల ఇన్‌ఛార్జి తహశీల్దారుగా ఉన్న గరిక మహేశ్వరి, పోలీసులు, సచివాలయ సిబ్బంది ఒకరి తరువాత ఒకరుగా వెళ్లి సమస్యను తెలుసుకున్నారు. అంతే.. తరువాత ఎవరికి వారు ఆయా శాఖల అధికారులు మిన్నకుండిపోయారు. అప్పటి నుంచి భూవివాదం రోజు రోజుకూ జఠిలమైంది. పలు ప్రజాసంఘాల నాయకులు సైతం అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. సుప్రీంకోర్టు సొన పోరంబోకు భూములపై ఇచ్చిన తీర్పుల గురించి గుర్తు చేశారు. అధికారులు మాత్రం ఇవి ఏమీ పట్టించుకోలేదు. వివిధ శాఖల అధికారులు సమన్వయంగా చర్చించుకొని సమస్య పరిష్కారానికి కృషి చేయలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి సందర్భాలు తలెత్తినప్పుడు ప్రభుత్వ నిబంధనల మేరకు అధికారులు పని చేయాల్సి ఉంటుంది. ఆ స్థలం ఎవరికి దక్కుతుందో క్షుణ్ణంగా విచారించి ప్రకటన చేయాల్సి ఉంది. కనీసం వివాదం సద్దుమణిగించడానికి ఆస్థలంలో బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అధికారులు మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు కలుగజేసుకొని స్థానికంగా ఎలాంటి లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తకుండా నిక్కచ్చిగా వ్యవహరించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎఎస్ఐ బి శామేలు, ఆర్ఐ పి సత్యం, విఆర్ఒలు శివారెడ్డి, సత్యనారాయణ, పకృద్దీన్, సచివాలయ సర్వేయర్ శివప్రసాదు, దేశాయిపేట పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాగేశ్వరరావు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలం కొల్లవారిపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందాడు. పెద్దివారిపాలెం గ్రామానికి చెందిన మాదాసు నాగేశ్వరరావు(60) తన ద్విచక్ర వాహనంపై పర్చూరు వైపు వస్తుండగా వెనుక నుంచి అతి వేగంతో వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొంది. నాగేశ్వరరావును కారు కొంత దూరం వరకు లాక్కొని వెళ్లింది. దీంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న మార్టూరు సీఐ ఫిరోజ్, పర్చూరు ఎస్ఐ చెంచుప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పర్చూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని యువకుడు మృతి



మృతి చెందిన గుర్తు తెలియని యువకుడు

గుర్తు తెలియని వ్యక్తి ఇంకొల్లు రోడ్డులోని అనూష కోల్డ్ స్టోరేజ్ సమీపంలో ఫిట్స్ వచ్చి కొట్టుకొను చుండగా అటుగా వెళుతూ చూసినవారు 108 అంబులెన్స్‌కి ఫోన్ చేసి 108 అంబులెన్స్‌లో పర్చూరు గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించారు. ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వ్యక్తి మరణించినట్లు డాక్టర్ తెలిపారు. వివరాలు తెలిస్తే పర్చూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ చెంచుప్రసాద్ 9121102150కు సమాచారం తెలియజేయాలని కోరారు.

డిగ్రీ ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టిసి రవిచంద్ర కుమార్

ప్రజాశక్తి-రేపల్లె

2023-24 విద్యా సంవత్సరంలో రేపల్లె ఏబి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రవేశాలకు ఈ నెల 19 నుంచి 24 వరకు విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టిసి రవిచంద్ర కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 26 నుంచి 30 వరకు వెబ్ ఆప్షన్లను విద్యార్థులు ఎంపిక చేసుకోవాలన్నారు. జులై 4 నుంచి మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభం అవుతాయని ప్రిన్సిపల్ డాక్టర్ టి సి రవిచంద్ర కుమార్ తెలియచేశారు. రేపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో బిఎస్‌సి (కంప్యూటరు సైన్స్), బిఎస్‌సి (మాథ్స్), బిఎస్‌సి (ఫిజిక్స్), బిఎస్ సి (కెమిస్ట్రీ), బిఎస్‌సి (జువాలజీ), బికామ్ (కంప్యూటరు అప్లికేషన్స్), బిఏ (హిస్టరీ) కోర్సులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కళాశాలలో అధునాతన కంప్యూటరు ల్యాబ్‌లు, ఈ, వర్చువల్ క్లాస్ రూమ్స్, ఆధునిక హంగులతో నూతనంగా ఏర్పాటు చేసిన సెమినార్ హాల్, ఉచిత వై-ఫై సౌకర్యం ఉన్నాయని అన్నారు. విద్యార్థులు కళాశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

పెద్ద దోర్నాల ఎస్ఐ బదిలీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల ఎస్ఐగా పని చేస్తున్న ఎం.శ్రీనివాసరావు ఒంగోలు డిసిఆర్‌బికి బదిలీ అయ్యారు. పెద్దదోర్నాల ఎస్ఐగా ఇంకా ఎవరినీ నియమించలేదు. శ్రీనివాసరావు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన అనతికాలం లోనే బదిలీ అయ్యారు.

రక్తదానం చేసి ప్రాణాలను కాపాడండి




అద్దంకిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అద్దంకి

రక్తదానం చేయండి ప్రాణాపాయ స్థితిలో ఉండి రక్త నిధులు అవసరమైనవారి ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అద్దంకి సీఐ ఎం రోశయ్య పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ మేదరమెట్ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక హెల్త్ సెంటర్ నుంచి రక్తదానం యొక్క విలువలను, ఆవశ్యకతను గురించి వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచే విధంగా సాగిన ర్యాలీని సీఐ రోశయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అనేక మంది ప్రజలు సకాలంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. మనం స్వచ్ఛందంగా తమ రక్తాన్ని దానం చేసినట్లయితే ఆ రక్తం ఆపదలో ఉన్న బాధితులకు ప్రాణం పోస్తుందని, వారికి పునర్జన్మ కలిగించిన వారు అవుతారని పేర్కొన్నారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలకు ముప్పు ఉంటుందని, అనారోగ్యం పాలవుతారని, జబ్బులు వస్తాయని ప్రజల్లో అపోహలు ఉన్నాయని, కానీ రక్త దానం చేసినవారికి ఎటువంటి ప్రాణహాని గాని, ఎటువంటి ఇతర జబ్బులు గాని సోకవని అన్నారు. పి వెంకటకృష్ణ మాట్లాడుతూ మన దగ్గర అధిక రక్త నిల్వలు ఉంటే బాధితులకు సకాలంలో రక్తం అందించి వారి ప్రాణాలు కాపాడటం సులభతరం అవుతుందని అన్నారు. డాక్టర్ ప్రదీప్తి మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రతి మనిషి సంవత్సరానికి మూడుసార్లు చేయొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు లోహిత వైద్యులు శరత్ కుమార్ ఐసిటిసి కౌన్సిలర్ రమేష్ ఓబుల్‌రెడ్డి, హాస్పటల్ సిబ్బంది, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ పిడి బివి సాగర్, సిబ్బంది ఓఆర్‌డబ్ల్యు కరుణ, సిహెచ్ శివ పార్వతి, పార్వతి, టి రాధ, పి కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

చీరాల: అత్యవసర సమయాలలో అందుబాటులో రక్తం లేకపోవడంతో దేశంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, యువత అందరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా సమాజంలో నిలవాలని ఆపద్బాంధవుడు బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ సంతోష్ అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా కరూర్ వైశ్యా బ్యాంక్, శ్రీ లక్ష్మీ గణపతి వైకుంటపురం యూత్ మరియు సర్వెంట్ ఆఫ్ క్రైస్ట్ గాస్పల్ మినిస్ట్రీస్ వారి సహకారంతో పట్టణంలోని కరూర్ వైశ్యా బ్యాంక్ పైన ఉన్న స్థానిక ఆపద్బంధు బ్లడ్ సెంటర్ వారు నిర్వహించిన బ్లడ్ క్యాంప్ బుధవారం విజయవంతం అయింది. ఈ నెట్ బ్యాంకులు సుమారు 22 మంది హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రక్తదానం ఎంతో ఆరోగ్యకరమని, మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ సంతోష్, శ్రీకాంత్, రాము, మరియు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదానం నిర్వహిస్తున్న బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు



వైద్యశాలలో చికిత్స పొందుతున్న పోలయ్య

వ్యక్తిపై కొడవలితో దాడి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం


పుల్లలచెరువు మండలం మల్లాపాలెం ఎస్సి కాలనీలో బుధవారం దారుణం జరిగింది. తెలిసిన సమాచారం మేరకు ఎస్సి పాలెంకు చెందిన కందుల పోలయ్య అనే వ్యక్తి ముటుకూరి ముసలయ్యకు కొంత నగదు అప్పు ఉన్నట్లు తెలిసింది. ఆ విషయంపై ఉదయం గ్రామంలో నిలదీసి అడిగాడు. వారి ఇద్దరి మధ్య కొంత ఘర్షణ జరిగింది. కందుల పోలయ్య సాయంత్రం గ్రామంలో ఒకచోట వేరే వారితో మాట్లాడుతున్న సమయంలో వెనుక నుండి కొడవలితో వచ్చిన ముటుకురి ముసలయ్య అనే వ్యక్తి కందుల పోలయ్య గొంతు కోసే ప్రయత్నం చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన పోలయ్యను యర్రగొండపాలెం వైద్యశాలకు తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి 10 కుట్లు పడినట్లు తెలిపారు. కొడవలి కొంచెం లోపలికి దిగి ఉంటే ప్రాణాపాయం జరిగేదని వైద్యులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ ఘర్షణ వారిద్దరూ పేకాట ఆడే క్రమంలో తలెత్తిందని, అది కాస్తా చిలికి చిలికి గాలివానలా పెద్దదైందని గ్రామస్తులు చెబుతున్నారు.

మహిళా డిగ్రీ కళాశాలను కాపాడండి

- ఉన్నత విద్యకు దూరమవుతున్నమహిళలు
- కళాశాలపై అధికారుల నిర్లక్ష్యపు నీలినీడలు
- ప్రజా ప్రతినిధులు స్పందించాలి: ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల పట్టణంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) జిల్లా కార్యదర్శి ఆర్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోన రఘుపతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్య మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన బాపట్లలో ఉన్న ఏకైక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వివిధ గ్రామాల నుంచి పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుకోడానికి ఆసరాగా ఉందన్నారు. యేడేళ్లకు పూర్వం బాపట్లకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వచ్చినప్పటికీ కళాశాల పక్కా భవనం నిర్మాణానికి నోచుకోలేదన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు ఈ కళాశాల అభివృద్ధిపై శ్రద్ధ కనబరచకపోవడంతో మహిళలు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు. నేడు డిగ్రీ విధానంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా కళాశాల అస్తవ్యస్తంగా తయారైందన్నారు. 2023- 24 విద్యా సంవత్సరం నుంచి నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా డిగ్రీలో మేజర్ సబ్జెక్ట్స్ మైనర్ సబ్జెక్ట్స్ అనే కొత్త పద్ధతిని ప్రవేశ పెట్టారన్నారు. ఈ విధానంలో ప్రతి గ్రూపునకు మూడు తరగతి గదులు అవసరమవుతున్నారు. ఇప్పటికే డిగ్రీ కళాశాలలో విద్యార్థులు నిష్పత్తికి తగ్గట్టు తరగతి గదులు లేక ఉదయం మధ్యాహ్నం అంటూ రెండు షిఫ్ట్‌లు గా కళాశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కళాశాలలో బోధిస్తున్న బిఏ, బీకాం, బీఎస్సీ, గ్రూపులో నుంచి మేజర్, మైనర్ గ్రూపులను ఎంచుకొని సైన్స్ లోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన బిజెడ్‌సి గ్రూపునకు తరగతి గదులు లేవనే కారణంతో తీసివేయడం సరికాదన్నారు. ఇంటర్లో బైపిసి చదివి ఉన్నత విద్యలో బిజెడ్‌సి గ్రూప్‌ను అభ్యసించాలనే విద్యార్థులకు ఈ విధానం శాపంగా మారిందని అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి కళాశాలలో అందుకు తగిన ఏర్పాట్లు చేసి బీజెడ్‌సి గ్రూప్‌ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ యేడాది ఈ గ్రూపు తీసివేస్తే వచ్చే యేడు నుంచి ఈ గ్రూపుతో పాటు బోటనీ సబ్జెక్టు పోస్ట్ కూడా ఉండదని, క్రమంగా కళాశాలలో సంఖ్య తగ్గిందనే కారణంతో పూర్తిగా కళాశాల మూతపడే అవకాశం ఉందని అన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే ప్రభుత్వ కళాశాలలను మూసివేసే


ఎమ్మెల్యే రఘుపతికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

విధానాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మానుకోవాలన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి కళాశాలలో అన్ని గ్రూపులను కొనసాగించే విధంగా తరగతి గదులను ఏర్పాటు చేయాలని ఆర్య కోరారు. బిజెడ్‌సి గ్రూపును కొనసాగించే విధంగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వమే స్థలం కేటాయించి కళాశాలకు పక్కా భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పేద మహిళా విద్యార్థులకు ఉన్నత విద్యకు దూరం చేస్తే ఎస్‌ఎఫ్‌ఐ పోరాటం చేస్తుందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహిళ కన్వీనర్ నాగలక్ష్మి, కళాశాల విద్యార్థులు స్నేహ జ్యోతి, రమ్య పాల్గొన్నారు.

మార్టూరు హైస్కూల్ హెచ్‌ఎంగా బండారు రూత్ మెర్సీ జాయ్

ప్రజాశక్తి-మార్టూరు రూరల్



ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధన అందించి వారు ఉన్నతంగా ఎదగడానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు నిరంతర కృషి చేస్తారని మార్టూరు మద్ది సత్యనారాయణ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బండారు రూత్ మెర్సీ జాయ్ అన్నారు. యద్దనపూడి మండలం పూనూరు హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై బేస్తవారిపేట మండలం పూసలపాడు జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా విధులు నిర్వహించిన రూత్ మెర్సీ ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించిన సాధారణ బదిలీలలో భాగంగా మార్టూరు ఎంఎస్ఎన్ జడ్పీ హైస్కూల్‌కు కౌన్సెలింగ్ ద్వారా బదిలీ అయ్యి హెచ్‌ఎం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన దుడ్డు డేవిడ్ సంతమాగులూరు మండలం చవిటిపాలెం జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బాధ్యతలు స్వీకరించిన రూత్ మెర్సీ జాయ్‌ని ఉపాధ్యాయులు అభినందించారు.

సచివాలయ ఉద్యోగులు సహనంతో సేవలందించాలి: ఎంపిడిఒ

ప్రజాశక్తి-రేపల్లె



సచివాలయ ఉద్యోగులు ప్రజలకు సహనంతో కూడిన సేవలందించాలని ఎంపీడీవో కె శివపార్వతి సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన వారు ఉపయోగించుకునేలా చేయాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రభుత్వ పథకాల గురించి వివరించి సహకరించాలన్నారు. సమస్యలపై వారు అందించిన అర్జీలను స్వీకరించి సకాలంలో పరిష్కరించాలన్నారు. ఉద్యోగులు సమయపాలన పాటించి కార్యాలయ రికార్డులు సక్రమంగా ఉంచాలని సూచించారు. సచివాలయ ఉద్యోగులు ఫీల్డ్ విజిట్ పేరుతో తరచూ విధులకు డుమ్మా కొడుతున్నట్లు ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయన్నారు. సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజా సమస్యలకు సంతృప్త స్థాయిలో పరిష్కారం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తెచ్చి, ప్రజల సమస్యలన్నింటినీ సంతృప్త స్థాయిలో పరిష్కరించాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.


వీక్షణ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, జెసి, ఎస్‌పి

గ్రామ, వార్డు సచివాలయాలను జిల్లా కలెక్టర్లు, జిల్లా సంయుక్త కలెక్టర్లు తప్పనిసరిగా తనిఖీలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారు. సచివాలయాలపై పర్యవేక్షణ మరింత పెరగాలని ఆయన సూచించారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంపై అధిక ప్రాధాన్యత చూపాలన్నారు. జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. జగనన్న కాలనీలలోని పక్కా గృహ నిర్మాణాలపై ప్రతివారం సమీక్షలు నిర్వహించాలని ఆయన కోరారు. జగనన్నకు చెబుదాం, గడప గడకూ మన ప్రభుత్వం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, జగనన్న కాలనీలలోని పక్కా గృహాలు, వ్యవసాయ రంగం, జల వనరులు, జగనన్న భూహక్కు మరియు భూరక్ష (రీ సర్వే) పథకాల అమలుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. వీక్షణ సమావేశంలో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, డిఆర్‌ఒ కె లక్ష్మీశివజ్యోతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


చేనేతల్లో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

చేనేత ధర్నాలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-వేటపాలెం

ఈ నెల 19న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని పలువురు చేనేత నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని పందిళ్లపల్లి, రామన్నపేట, కొనిచేటి చేనేత పూరి గ్రామాలలో చేనేతలతో గ్రూప్ సమావేశాలు నిర్వహించారు. చేనేత నిల్వలను కొనుగోలు చేయాలని, 11 రకాల చేనేత రిజర్వేషన్‌ను పటిష్టంగా అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మేరకు కరపత్రాల ప్రచారం నిర్వహించారు. చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో ధర్నాకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నుంచి పి కొండయ్య, జన సమైక్య దేవన వీర నాగేశ్వరరావు, జాతీయ చేనేత ఐక్య సంఘం నుంచి శిలం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


ప్రైవేటు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేస్తున్న డిఎంఅండ్‌హెచ్‌ఒ

అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-బాపట్ల

జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులు, స్కాన్ సెంటర్లు రోగులకు అందించే వైద్య సేవలపై అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ విజయమ్మ హెచ్చరించారు. బుధవారం బాపట్లలో ప్రైవేటు వైద్యశాలలు స్కాన్ సెంటర్లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో సమీకృత వ్యాధుల నిఘా కార్యక్రమం (ఇంటి గ్రేటెడ్ డిసీజ్ సర్వెలేన్స్ ప్రోగ్రామ్ ఐడిఎస్‌పి)లో సమీకృత ఆరోగ్య సమాచార వేదిక ఇంటి గ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ - ఐ హెచ్‌ఐపి ద్వారా నమోదు చేసే విధానాన్ని ఆమె పరిశీలించారు. ఐహెచ్‌ఐపి వ్యాధులు ప్రతిరోజూ ఆన్‌లైన్‌లో పొందుపరచాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్, ల్యాబ్‌లు పరీక్షలు నిర్వహించి సంక్రమిత వ్యాధులపై విధిగా అందుకు సంబంధించిన పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు రోగులకు అందించే చికిత్స, సేవలకు వసూలు చేసే ఛార్జీల వివరాలతో కూడిన ప్రదర్శన బోర్డులు అందరికీ కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తనిఖీల్లో జిల్లా డేటా ఎంట్రీ ఆపరేటర్ లక్ష్మణ్, హెచ్‌ఈ లక్ష్మీ నారాయణమ్మ, డిపిహెచ్‌ఎన్ఓ పద్మావతి పాల్గొన్నారు.

'దిశ' ఉంటే మీతో పోలీసులు ఉన్నట్లే: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

దిశ యాప్ మీ చెంత ఉంటే మీకు రక్షణగా మీతో పోలీసులు ఉన్నట్లేనని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసులు దిశ యాప్ మెగా డ్రైవ్ నిర్వహించారు. మహిళల రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన దిశ యాప్ గురించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి వారి చరవాణిలో దిశ యాప్ డౌన్లోడ్ చేసుకొని రిజిస్టర్ చేసుకొనేందుకు జూన్ 14, 15 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా దిశ యాప్ మెగా డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. బాపట్ల జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, వార్డు సచివాలయం మహిళా పోలీసులు వారి పరిధిలోని గ్రామాలు, బస్టాండ్, రైల్వే స్టేషన్, ముఖ్యమైన కూడళ్లు, కాలేజీలు, స్కూళ్లు, ఫ్యాక్టరీలలో దిశ యాప్ డౌన్లోడ్ వర్క్ షాప్ నిర్వహించి ప్రజలకు దిశ యాప్‌పై విస్తృత అవగాహన కల్పించి వారి చేత దిశ యాప్ డౌన్లోడ్, రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన దిశ యాప్‌ను మొబైల్ ఫోన్‌లో నిక్షిప్తం చేసుకున్నప్పుడే దిశ యాప్‌నకు సార్థకత చేకూరుతుందన్నారు. దిశ యాప్‌పై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించి వారి మొబైల్ ఫోన్‌లో దిశ యాప్ డౌన్లోడ్ చేసుకొని రిజిస్టర్ చేసుకొనేందుకు జిల్లా వ్యాప్తంగా దిశ యాప్ డౌన్లోడ్ మెగా డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాప్ రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మీ వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఆపద


యువతులతో దిశ యాప్ డౌన్‌లోడ్, రిజిస్ట్రేషన్ చేయిస్తున్న పోలీసులు

సమయంలో పోలీసు నుంచి తక్షణ సహాయం మీరు కోరినప్పుడు, దిశ ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేసిన వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం వెళుతుందన్నారు. ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చెయ్యలేని స్థితిలో ఉంటే, ఫోన్ గట్టిగా అటూ ఇటూ ఊపినా, పోలీసులకు సందేశం చేరిపోతుందని తద్వారా పోలీస్‌లు వెనువెంటనే సహాయం అందిస్తారని తెలిపారు. ఒకవేళ బాధితులు ఫోన్ కాల్‌కు స్పందించని పక్షాన, ఫోన్‌లో మాట్లాడలేని పరిస్థితులలో ఉన్నప్పుడు మాత్రమే మీ లొకేషన్ కంట్రోల్ రూమ్ ద్వారా సంబంధిత అధికారులకు చేరుతుందన్నారు. అంతేకాక దిశ యాప్‌లో 100, 112 వంటి అత్యవసర నెంబర్లతో పాటు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులు, మెటర్నిటీ సెంటర్లు, బ్లడ్ బ్యాంకులు, ట్రామా కేర్ సెంటర్లు, మెడికల్ షాపుల వివరాలు పొందుపరచి ఉన్నాయని తెలిపారు. దిశ యాప్ కేవలం మహిళలకే కాకుండా ప్రతి ఒక్కరికీ ఉపయోగపడుతుందన్నారు. దిశ యాప్ మీ ఫోన్లో ఉంటే మీ చుట్టూ 10 మంది పోలీస్‌ల రక్షణ ఉన్నట్లేనని జిల్లా ఎస్పీ తెలిపారు.

చేతులెత్తేశారు..!

- శిథిలమవుతున్న చేతి పంపులు
- నీళ్లున్నా నిరుపయోగంగా మారిన వైనం
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

చేతి పంపులు అలంకార ప్రాయంగా మారాయి.గత ఐదేళ్లుగా వాటి నిర్వహణను పట్టించుకోనందున తుప్పు పట్టి శిథిలావస్థలకు చేరాయి. బోర్లలో నీళ్లున్నా మరమ్మతులు చేయకపోవడంతో నిరుపయోగంగా మారాయి.

ఏటా వర్షాలు సమద్ధిగా కురవడంతో చెరువులు, కుంటలు నిండుగా కనిపిస్తున్నాయి. దశాబ్దాల తరబడి ప్రజల తాగునీటి అవసరాలను తీర్చిన చేతిపంపుల విషయంలో అధికారులు పట్టనట్లు వ్యవహరించడంతో అలంకారప్రాయమై శిథిలమవుతున్నాయి. సుమారు 40 ఏళ్ల కిందటి వరకు గ్రామాలతో పాటు పట్టణాల్లోనూ ప్రభుత్వ పరంగా ప్రజలకు అందించే తాగునీటి వసతికి ప్రధాన ఆదరువుగా నిలిచిన చేతి పంపులను నిర్లక్ష్యం చేయడంతో చాలా చోట్ల తుప్పు పడుతున్నాయి.

వేసవిలోనూ..

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 1,756 చేతి పంపులున్నట్లు అధికారిక గణాంకాలు



తుప్పు పట్టిన చేతి పంపు

చెబుతున్నాయి. యర్రగొండపాలెం మండలంలో 413 చేతి పంపులకు గానూ 39 చేతి పంపులు పని చేస్తున్నాయి. త్రిపురాంతకం మండలంలో 379 గానూ 299 పని చేస్తున్నాయి. పుల్లలచెరువు మండలంలో 369 గానూ 81 పని చేస్తున్నాయి. పెద్దారవీడు మండలంలో 303 గానూ 31 పని చేస్తున్నాయి. పెద్దదోర్నాల మండలంలో 292 గానూ 21 పని చేస్తున్నాయి. ఇలా మొత్తంగా 1,756 చేతి పంపులకు గానూ 471 చేతి పంపులు మాత్రమే ప్రజలకు ఉపయోగపడుతున్నాయి.

నాలుగేళ్లుగా విడిభాగాల సరఫరా లేక..

చేతి పంపుల నిర్వహణ కోసం నియోజకవర్గ స్థాయి బోరు



మరమ్మతులకు గురైన చేతి పంపు

మెకానిక్‌లు ఉన్నారు. మండల స్థాయిలో తాత్కాలిక విధానంతో సిబ్బందిని గతంలో ప్రభుత్వం నియమించింది. వారి ద్వారా క్షేత్ర స్థాయిలో చేతి పంపుల నిర్వహణ చేపట్టేవారు. గడచిన నాలుగేళ్లుగా మరమ్మతుల గురించి ప్రభుత్వం పట్టించుకోలేదు. వాటికి అవసరమైన పైపులు, కమ్మీలు, ఇతర విడి భాగాల కొనుగోళ్లు, సరఫరా ఆగిపోయింది. సిబ్బంది అందుబాటులో ఉన్నా విడిభాగాలు. లేనందున మరమ్మతులు చేపట్టలేని దుస్థితి నెలకొంది. ప్రభుత్వం స్పందించి చేతిపంపుల నిర్వహణకు చర్యలు చేపడితే తాగునీటి ఇబ్బందులకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పడుతుంది.

టిడిపితో 'భవిష్యత్‌కు గ్యారంటీ'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్ర భవిష్యత్తుకు టిడిపి గ్యారంటీ అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. మండలంలోని ఇష్టకామేశ్వరి దేవాలయంలో బుధవారం ఆయన ప్రత్యేక పూజలు న్విహించారు. అనంతరం పాలుట్ల గిరిజన గ్రామంలో ప్రతి ఇంటికీ తిరిగి గిరిజనులను ఆప్యాయంగా పలకరించారు. టిడిపి మ్యానిఫెస్టో గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ రాజమహేంద్రవరం వేదికగా టిడిపి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన మహానాడులో సంక్షేమ రంగంలో ఆరు హామీలు ఇస్తూ రాష్ట్ర భవిష్యత్‌కు తెలుగుదేశం పార్టీ గ్యారంటీ అని అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.



గిరిజనులతో మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

భవిష్యత్‌కు గ్యారంటీ పేరిట మినీ మేనిఫెస్టోనూ ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి, నాయకులు మంత్రూ నాయక్, నలగాటి మల్లయ్య, చెవుల అంజయ్య, కొత్తమాసు సుబ్రమణ్యం, తోటా మహేష్ నాయుడు, మెడబలిమి అచ్యుతరావు, వేగినాటి శ్రీనివాస్, కిశోర్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు అలవెన్స్ ఇవ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల

పజాశక్తి- సంతనూతలపాడు

ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు మండల పరిధిలోని మంగమూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులు బుధవారం ఆయన పరిశీలించారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధి చట్టానికి నిధులు తగ్గించినట్లు తెలిపారు. ఫలితంగా సమ్మర్ అలవెన్స్‌కు కోత పడినట్లు తెలిపారు. మేట్లు వ్యవస్థ రద్దుచేసి వారికి ఇచ్చే పారితోషకం లేకుండా



కూలీలతో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

చేశారని తెలిపారు. కూలీలు పనికి రాకుండా చేసేందుకు పనికిమాలిన నిబంధనలు పెట్టారని విమర్శించారు. దేశ సంపదను అంబానీ ఆదోని లాంటి కొద్ది మందికి దోచిపెడుతూ ఉపాధి కూలీలను పట్టించు కోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎస్‌కె. మస్తాన్, జంగం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ

ప్రజాశక్తి-మార్కాపురం

అత్యవసర సమయాలలో ప్రమాదాల నుంచి బయటపడి... సాటి మనిషి ప్రాణాలను కాపాడాలంటే రక్తం ఎంతో అవసరమని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మార్కాపురం బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ చెప్పారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక శ్రావణి హాస్పిటల్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ మార్కాపురం సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉచిత రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు బుధవారం నిర్వహించారు. ల్యాబ్ టెక్నీషియన్లు చైతన్య, లూదియా, బాషా తదితరులు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఆర్‌కెజె.నరసింహం, సభ్యులుకస్తూరావు, రోజ్ లిడియా, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం

ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం



ఉచిత బ్లడ్ గ్రూప్ పరీక్ష నిర్వహిస్తున్న డాక్టర్ కనకదుర్గబు

నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వెన్నా హనుమా రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉషా ఈశ్వరన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో...

ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ సంగు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని డాక్టర్ పగడాల లక్ష్మిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా 20 సార్లు కంటే ఎక్కువగా రక్తదానం చేసిన మార్తాల శ్రీనివాసరెడ్డి, యక్కలి నరేష్ కుమార్, కందూరి రవికుమార్ , ఉద్దండం వీర శంకరయ్య సన్మానించి కానుకలు అందజేశారు.

కిట్స్ కాలేజిలో....

కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ అన్నా కృష్ణ చైతన్య, ప్రిన్సిపల్ డాక్టర్ వెన్నా కష్ణారెడ్డి, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, ఎఒ ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు రామ్మోహన్, డాక్టర్ అనిల్ కుమార్, కె.రాముడు, కె.కిషోర్ బాబు, బి.రాజు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



జగనన్న విద్యాకానుక పంపిణీ చేస్తున్న వెంకాయమ్మ

జగనన్న విద్యాకానుక పంపిణీ

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక ఎన్ఎస్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యాకానుకలను జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని,ఉన్నత చదువులు చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ బిజవహర్, ఎంఇఒ రవి,ప్రధానోపాధ్యాయులు జె యాకోబు, వీరారెడ్డి, బూదవాడ సర్పంచి మరియమ్మ, విద్యాకమిటీ చైర్మన్ నాగమణి,కౌన్సిలర్ ఖాజావలి,మూలె వెంకటేశ్వరరెడ్డి, జయరామిరెడ్డి, ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ జవహర్

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సంధర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐల ఆధ్వర్యంలో ముద్రించిన భగత్‌సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ పోస్టర్‌ను జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ బి.జవహర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో రక్తదానం గొప్పదని తెలిపారు. రక్తదానం ద్వారా మరొకరి జీవితాన్ని కాపాడవచ్చునని తెలిపారు. ఈ .కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు పూసపాటి వెంకటరావు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ధువరాజ్, మండల నాయకులు హర్షన్, నాగుల్‌మీరా, డివైఎఫ్ఐ మండల కన్వీనర్ విజయ్, డాక్టర్ లక్ష్మిశారద తదితరలు పాల్గొన్నారు.

ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ 2023-24లో విద్యా సంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీధర్ నాయుడు బుధవారం తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 19 నుంచి 24 లోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈనెల 26 నుంచి 30లో వెబ్‌లో ఆప్షన్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యా మండలి కళాశాల విద్యలో చేపట్టిన మార్పులకనుగుణంగా ఈ ఏడాది నుంచి డిగ్రీలో ప్రతి గ్రూపులో సింగిల్ మేజర్ సబ్జెక్టు ఉంటుందన్నారు. అలాగే ఓ మైనర్ సబ్జెక్టు కూడా ఉంటుందని తెలిపారు. ఈ విద్యా విధానానికనుగుణంగా ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో బిఎస్‌సిలో గణితం, వక్షశాస్త్రం మేజర్ సబ్జెక్టుగా కంప్యూటర్ సైన్స్, రసాయన శాస్త్రం మైనర్ సబ్జెక్టుగా ఉంటాయని తెలిపారు. బిఎలో చరిత్ర మేజర్ సబ్జెక్టుగా, ఆర్థిక శాస్త్రం మైనర్ సబ్జెక్టుగా ఉంటుందన్నారు. బికాం గ్రూపులో కంప్యూటర్ అప్లికేషన్స్ మేజర్ సబ్జెక్టుగా, ఆర్థిక శాస్త్రం మైనర్ సబ్జెక్టుగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివిన విద్యార్థులు సిసిఇ జాబ్ పోర్టల్‌లో నమోదు చేసుకొని ఉద్యోగాలు పొందవచ్చునని తెలిపారు. తమ కళాశాలలో స్కిల్ హబ్‌లో శిక్షణ పొంది ఉద్యోగాలు పొందవచ్చునని చెప్పారు. విద్యార్థులు ఈ అకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గ్రంథాలయంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని శాఖా గ్రంథాలయాన్ని జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆమె గ్రంథాలయంలో ఉన్న పుస్తకాల వివరాలు, పోటీ పరీక్షలకు ఉన్న పుస్తకాలు, మౌలిక సదుపాయాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బల్లలు, విద్యుత్ సరఫరా అంశంను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన పుస్తకాలు కొనుగోలు చేయాలని తెలిపారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. తదనుగుణంగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు కటికల ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

మట్టి నమూనాలు సేకరణ

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడు వ్యవసాయశాఖ కార్యాలయంలో మట్టి నమూనా సేకరణను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం సబ్‌డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్.రమాదేవి మాట్లాడుతూ ప్రతి రైతు భరోసా కేంద్రానికి మట్టి నమూనా సేకరణపై టార్గెట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. సిబ్బంది తమ టార్గెట్‌ను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎఒ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కౌలు రైతు కార్డులు, కౌలు రైతులకు తీసుకోవాల్సిన టార్గెట్లు పూర్తి చేయాలన్నారు. పిఎం కిసాన్, ఇకెవైసి పెండింగ్ ఉన్నాయని, వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల పరిధిలోని తువ్వపాడు(దక్షిణపల్లి)లో శ్రీరామ చంద్రస్వామి మందిరంలో ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవము బుధవారం నిర్వహించారు. కడప జిల్లా బద్వేలుకు చెందిన ప్రతిష్టాచార్యులు బ్రహ్మశ్రీ ఒరుగంటి సీతారామశర్మ ఆధ్వర్యంలో పలువురు వేదపండితులు మంత్రోచ్ఛరణ నడుమ విగ్ర ప్రతిష్ఠను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-దర్శి

తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో తాళ్ళూరు మండలం బెల్లంకొండవారిపాలెంలోని అంకమ్మతల్లి గుడి నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరయ్యాయి. అందులో భాగంగా గుడి నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోశం మధుసూధనరెడ్డి దంపతులు, మాజీ ఎంపిపి కోట రామిరెడ్డి, ఐవిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలకు బియ్యం అందజేత

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని దివాకరపురం ప్రాథమిక పాఠశాలకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్.అరుణ, ఆమె భర్త స్వర్ణ రమణయ్య రూ.10వేల విలువైన మసూర బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ దాస్‌ప్రసాద్, పెదఇర్లపాడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎ.మల్లికార్జున, పిసిపల్లి జడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఆర్. శ్రీనివాసులు, గృహసారథుల మండల కన్వీనర్ శీలం సుదర్శనం, పిఎంసి చైర్మన్ మల్లికార్జున, గ్రామస్తులు శ్రీను, పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రావణి పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

యర్రగొండపాలెం : యర్రగొండపాలెంలోని ఎస్‌సి బాలికల, ఎస్‌సి బాలికల కాలేజీ హాస్టల్లో చేరేందుకు ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వసతి గృహ సంక్షేమాధికారి షేక్ యాసిన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో మూడో తరగతి నుంచి డిగ్రీ వరకూ సీట్లు అందుబాటులో ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థినులకు స్టడీ మెటీరియల్, ట్యూటర్ ద్వారా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

మృతుడి కుటుంబానికి

న్యాయం చేయాలని రాస్తారోకో

ట్రాఫిక్‌కు అంతరాయం

ప్రజాశక్తి-పొదిలి

కారు బైకును ఢీకొన్న ఘటనలో మృతిచెందిన మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ దళితులు బుధవారం రాస్తారోకో నిర్వహించారు. కొనకనమిట్ల మండలం కాట్రగుంట పంచాయతీ పరిధిలోని పేరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దళితుడు కరేటి బాలనాగయ్య(40) రోజువారీ తాపీ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజులాగే పనులు ముగించుకొని బైకుపై ఇంటికి వెళ్తున్న సమయంలో ఒంగోలు – నంద్యాల జాతీయ రహదారిలో బచ్చలకూరపాడు వద్దకు వచ్చే సరికి బేస్తవారిపేట నుండి ఒంగోలు వస్తున్న కారు ఢీకొంది. దీంతో బాలనాగయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



రాస్తారోకో నిర్వహిస్తున్న మృతుడి బంధువులు

బుధవారం పంచనామా నిర్వహించాల్సి ఉంది. ప్రమాదానికి కారణమైన కారు యజమాని , డ్రైవర్ మృతుడి కుటుంబానికి అందుబాటు రాలేదు. దీంతో ఆగ్రహించిన మృతుడి కుటుంబ సభ్యులు, పేరారెడ్డిపల్లి గ్రామస్తులు పట్టణంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారికి ఇరువైపుల వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న పొదిలి, కెకెమిట్ల ఎస్‌ఐలు కె.మల్లికార్జున, కె.దీపిక ఘటనా స్థలానికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, మృతుడి కుటుంబ సభ్యుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. చివరకూ పోలీసులు సర్దిచెప్పడంతో ఆందోళన కారులు రాస్తారోకోను విరమించారు.

పోలీసుల నిర్లక్ష్యంతో పోస్టుమార్టం వాయిదా..

పోలీసుల నిర్లక్ష్యంతో పంచనామా వాయిదా పడింది. దీంతో మతుడి కుటుంబ సభ్యులు మత దేహాన్ని హాస్పిటల్లో వదిలి పెట్టి వెళ్లారు. దీంతో మతదేహాన్ని మార్చురీలో పెట్టారు.

ట్రైనింగ్ క్యాంపులతో విద్యార్థులకు భవిష్యత్తు

ప్రజాశక్తి-టంగుటూరు

ఎన్‌సిసి ట్రైనింగ్ క్యాంపుల ద్వారా విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు ఉంటుందని స్థానిక పేస్ ఇంజినీరింగ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రకాశం జిల్లా స్థాయి ఎన్‌సిసి ట్రైనింగ్ క్యాంపును శ్రీధర్ బుధవారం పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ 34వ ఎన్‌సిసి బెటాలియన్ ద్వారా వార్షిక ట్రైనింగ్ క్యాంపు ఈనెల 12 నుంచి 21 వరకూ పెళ్లూరులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపు సందర్భంగా పలు రకాల ట్రైనింగ్ ఈవెంట్స్ లో ఫైరింగ్ కాంపిటీషన్స్, డ్రిల్, వెపన్స్ హ్యాండ్లింగ్ విభాగాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. క్యాంపులకు ఎంపికైన ఎన్‌సిసి విద్యార్థులను సికింద్రాబాద్, ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్ సెలక్షన్స్‌కు పంపనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ట్రైనింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అజయ్ కుట్టిన్హో, శిక్షణ సిబ్బంది, కళాశాల అధ్యాప బందం తదితరులు పాల్గొన్నారు.



ట్రైనింగ్ క్యాంపులో పాల్గొన్న ఎన్‌సిసి విద్యార్థులు

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే మద్దిశెట్టి

ప్రజాశక్తి-దర్శి

రాష్ట్ర విద్యాశాఖామంత్రి సత్యనారాయణను దర్శి ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ బుధవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని కలిసిన వారిలో పిసిఎస్ చైర్‌పర్సన్ బత్తినేని వెంకటేశ్వర్లు, ఎంపిపి గోళ్లపాటి సుధారాణి అచ్చయ్య, సర్పంచులు రాము, సానికొమ్ము తిరుపతిరెడ్డి, శేషిరెడ్డి, విజయ్, శ్రీనివాసరావుతో పాటు మిల్లర్ బుజ్జి. నాగిరెడ్డి ఉన్నారు.



మంత్రితో ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

ప్రజలు సహకరించాలి : సిఐ

ప్రజాశక్తి - గిద్దలూరు

గిద్దలూరు సర్కిల్ పరిధిలో చోరీలను అరికట్టేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సిఐ దేవ ప్రభాకర్ తెలిపారు. దూరప్రాంతాలు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లే గృహ యజమానులు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు ఇంట్లో నగదు కానీ లేదా విలువైన వస్తువులు ఉంచరాదని తెలిపారు. తమ బంధువుల ఇళ్లు లేదా బ్యాంక్ లాకర్‌లో భద్రపరచుకోవాలని సూచించారు. వేసవి నేపథ్యంలో ఆరుబయట నిద్రించేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరు బయట నిద్రించే వారు తమ ఒంటిపై బంగారం ఆభరణాలు ఉంచుకోరాదన్నారు. దూరప్రాంతాలకు వెళ్లే వారు పోలీస్ స్టేషన్, సచివా లయ మహిళా పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. చోరీల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సిఐ కోరారు.

మంత్రికి పరామర్శ

ప్రజాశక్తి-కనిగిరి

పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారధి ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. అందులో భాగంగా రాష్ట్రరెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి బుధవారం పార్థసారధిని కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు పాల్గొన్నారు. అదేవిధంగా రాజ్యసభసభ్యుడు మోపిదేవి వెంకటరమణారావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

చెగువేరాకు నివాళి

ప్రజాశక్తి-దర్శి

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చెగువేరా జయంతి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెగువేరా చిత్రపటానికి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కెవి.పిచ్చయ్య, గ్రంథపాలకురాలు సుమతి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జెస్సీపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ర్యాలీ

ప్రజాశక్తి-పిసిపల్లి

అంగన్‌వాడి కేంద్రాల్లో అన్ని వసతులతో కూడిన విద్యనందిస్తున్నట్లు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎస్‌కె.జరీనా తెలిపారు. మండల పరిధిలోని పెద అలవలపాడు అంగన్‌వాడీ కేంద్రంలో పూర్వప్రాథమిక విద్యపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరీనా మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.సుబ్రమణ్యం, మహిళా పోలీసు శైలజా, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

. **కనిగిరి :** కనిగిరి మండలం గురువాజీపేట సెక్టార్ పరిధిలోని వీర్లదిన్నె అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం సూపర్‌వైజర్ ఎంవిఎస్.పార్వతి ఆధ్వర్యంలో జనభాగీదారి కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో 3 నుంచి 6 సంవత్సరాలలోపు చిన్నారులకు ఆట పాటలతోకూడిన విద్యనందిస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు,బాలింతలు రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జులై నుంచి గర్భిణులు,బాలింతలకు ఇంటి వద్ద రేషన్ అందజేసున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం నిర్మల, ఎంఎల్‌ఎస్‌పి ఉష్మశ్రీ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

108 వాహనంలో పనిచేస్తూ ఇటీవల మృతిచెందిన చెందిన ఓ ఉద్యోగి కుటుంబానికి సహచర సిబ్బంది అండగా నిలిచారు. కొండపిలో 108 వాహన ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న దారా మధుబాబు మృతిచెందాడు. అందులో భాగంగా ఆయన కుటుంబ సభ్యులకు 108 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దర్గా మస్తాన్ వలి ఆధ్వర్యంలో మతుడి కుటుంబ సభ్యులకు జిల్లాలోని ఉద్యోగులందరూ కలిపి 1,25,500 ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది సురేంద్ర, వేణు, సౌజన్య, 108 ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-కనిగిరి

ఇంటర్మీడియట్ బెటర్‌మెంట్ ఫలితాల్లో తమ విద్యార్థినులు ప్రతిభ చాటినట్లు ఎంఎస్‌ఆర్ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ వెంకటరెడ్డి తెలిపారు. ఎంపిసి ఇంగ్లీషు మీడియంలో షేక్ షమీరా 463, సాయిచందన 462 మార్కులు సాధించినట్లు తెలిపారు. బైపిసి ఇంగ్లీషు మీడియంలో దోగుపర్తి నాగూర్ బి 427, వీరంరెడ్డి భానురెడ్డి 424 మార్కులు సాధించినట్లు తెలిపారు. మొత్తం 32 మంది 400కు పైగా మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

ఆక్రమిత స్థలాన్ని వదిలేసినట్టేనా?

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు పిఎసిఎస్‌కు చెందిన అద్దేపల్లి గోడౌన్ స్థలం వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. దాతలు ఇచ్చిన స్థలాన్ని ఏ ఒక్కరూ ఆక్రమించటానికి గాని, తిరిగి తీసుకోవటానికి గాని హక్కు లేదని జిల్లా ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో అందుకు భిన్నంగా జరుగుతోంది. అద్దేపల్లి గోడౌన్ స్థలం ఎంతవరకు ఉందో పరిశీలించి ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని కింది స్థాయి అధికారులకు సూచించినా అందుకు భిన్నంగా ఆక్రమించిన రెండు సెంట్ల స్థలాన్ని వదిలేసి మిగిలిన స్థలంలో స్థానిక పిఎసిఎస్ సిఇఒ ఫ్లెక్సీ బోర్డును ఏర్పాటు చేశారు. దీంతో ఆక్రమణదారులకు అధికారులే వత్తాసు పలుకుతున్నట్లుగా ఫ్లెక్సీ ఏర్పాటు చేశారని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. ఇదిలాఉండగా ప్రభుత్వ స్థలాన్ని అక్రమ ఆక్రమణకు గురికాకుండా చూడాలని ఇటీవల గ్రామానికి చెందిన కొందరు బాపట్ల జిల్లా కలెక్టర్‌కు స్పందనలో పిర్యాదు చేశారు. దీంతో ఆక్రమణదారులు ఫిర్యాదు చేసిన వ్యక్తిపై మంగళవారం దాడికి పాల్పడ్డారంటూ రేపల్లె పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు కూడా చేసుకున్నట్లు తెలిసింది. దీంతో జిల్లా పోలీస్ అధికారులు, జెసిలు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గోడౌన్ స్థల ఆక్రమణ, దానిపై జరుగుతున్న పరిస్థితులపై రెవెన్యూ, సహకార సంఘ జిల్లా అధికారులు విడివిడిగా పరిశీలించి పూర్తి సమాచారం సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. జిల్లా అధికారుల సమక్షంలో జరుగుతున్న సొసైటీ స్థల వివాదం ఏ మేరకు పరిష్కారం అవుతుందోనని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



ఆక్రమణదారులు కబ్జా చేస్తున్న పిఏసిఎస్ స్థలం ఇదే!



వ్యవసాయ సహాయకులకు శిక్షణ ఇస్తున్న అధికారి

వ్యవసాయ సహాయకులకు ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి-వేటపాలెం

వ్యవసాయ సహాయకులు మట్టి పరీక్షల గురించి అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఐ కాశీ విశ్వనాథం తెలిపారు. బుధవారం చల్లారెడ్డిపాలెం-2 రైతు భరోసా కేంద్రంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయకులకి మట్టి పరీక్షల గురించిన మొబైల్ అప్లికేషన్ ఎస్‌హెచ్‌సి గురించి వివరించారు. రైతుభరోసా కేంద్రం తరపున గ్రామంలో ఏర్పాటు చేయబడిన సిహెచ్‌సి వివరాలను వైఎస్సార్ యంత్ర సేవ మొబైల్ అప్లికేషన్‌లో నమోదు చేయడం గురించి తెలియజేశారు. పిఎం కిసాన్ ఈ కేవైసీ చేయించుకోని రైతులను సంప్రదించి ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని తెలిపారు. రైతుభరోసా 2023-24కు సంబంధించి వివిధ కారణాల చేత రిజెక్ట్ అయిన రైతుల వివరాలు విఏఏ లాగిన్‌కి వచ్చి ఉన్నాయి. వారిని సంప్రదించి ఆధార్ తప్పులు, ఎన్‌పిసిఐ యాక్టివేషన్ వంటివి చేయించుకోవాల్సిందిగా తెలియజేయమని గ్రామ వ్యవసాయ సహాయకులకి తెలియజేయడం జరిగింది. కొత్త రైతుభరోసా కేంద్రాలు కట్టడం గురించి సంబంధిత అధికారులతో, గ్రామ పెద్దలతో సంప్రదించి త్వరగా నిర్మాణం పూర్తి చేసే విధంగా వ్యవసాయ సహాయకులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. 2023 - ఖరీఫ్‌కు సంబంధించి ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పొలంబడి నిర్వహణ, ఖరీఫ్‌లో అవసరమైన విత్తనాలు, సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువుల విత్తనాల పంపిణీ, అవసరమయ్యే ఎరువులు మొదలైన వాటి సన్నద్ధత గురించి గ్రామ వ్యవసాయ సహాయకులకు అవగాహన కల్పించారు.



అగ్ని బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

అగ్ని బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు ఆర్థిక సాయం చేయడం కొంత ధైర్యాన్ని కల్పిస్తుందని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి బత్తుల సురేష్ అన్నారు. బాపట్ల మండలం నందరాజుతోట గ్రామానికి చెందిన ఆరేపల్లి వెంకటరమణమ్మ పూరింట్లో అద్దెకు ఉంటూ చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తరుణంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి పూర్తిస్థాయిలో ఇల్లు మొత్తం కాలిపోవడంతో కట్టుబట్టలతో రోడ్డుపై ఉన్న బాధితులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యంతో పాటు, రూ.4 వేల ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల సురేష్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న బాధితులను కొంతమేర ఆదుకునేందుకు స్నేహితుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్గనైజేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు ముందుకు రావాలని కోరారు. అగ్నిప్రమాదం వల్ల బాధితులకు సుమారు నాలుగు లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగిందని, పేదలను ఆదుకుని వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ఉపాధ్యక్షులు సుభాని, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు, చేగుడి దాసు, కందుల శ్రీకాంత్, కోటికలపూడి జయరాం, యాశం రాజా రమేష్, బొడపాటి మణికంఠ, గ్రామస్తులు సముద్రాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఇంజినీరింగ్ కళాశాలగా

'సెయింట్ ఆన్స్'కు ప్రతిష్ఠాత్మక అవార్డు

ప్రజాశక్తి-వేటపాలెం

ఆసియా పసిఫిక్ ప్రాంతంలో విద్య, సాంకేతిక పరిజ్ఞానంలో ఔన్నత్యాన్ని గుర్తించి ప్రోత్సహిస్తున్న ప్రముఖ సంస్థ ఆసియా పసిఫిక్ ఎడ్యుకేషన్ అండ్ టెక్నాలజీ (ఏపీఈటీఏ) ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ ఇంజినీరింగ్ కళాశాలగా సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీని సత్కరించిందని కళాశాల కార్యదర్శి వనమా రామకష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'ఉన్నత విద్యలో ఫ్యూచర్ టెక్నాలజీ-నూతన విద్యావిధానం (ఎన్ఈపీ) దక్పథం' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్‌రావు ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి గోవా ప్రభుత్వ విద్యా శాఖ కార్యదర్శి సర్‌ప్రీత్ సింగ్ గిల్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, సూర్యదత్త గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఛైర్మన్ డాక్టర్ సంజయ్ బి పుణె, కీలక ఉపన్యాసం చేశారు. ఎడ్యుకేషన్ పోస్ట్ చేసిన మూల్యాంకనం ప్రకారం వివిధ విద్యా ప్రమాణాలలో వారి కృషికి విశ్వవిద్యాలయాలు మరియు కళాశాలలకు శిఖరాగ్ర సదస్సులో అవార్డులు ప్రదానం చేయబడ్డాయి. ఈ సందర్భంగా గిల్ మాట్లాడుతూ అభ్యసనకు పునాది అయిన ప్రాథమిక, మాధ్యమిక మరియు ఉన్నత పాఠశాలల నాణ్యతను మెరుగుపరచాల్సిన తక్షణ అవసరాన్ని నొక్కి చెప్పారు. బలమైన పరిశ్రమ అనుసంధానం, విద్యార్థుల్లో ఎంటర్ ప్రెన్యూర్ షిప్, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం వంటి ప్రమాణాలకు విశ్వవిద్యాలయాలు, కళాశాలలు గుర్తింపు పొందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్య, అద్భుతమైన ఉద్యోగ నియామకాలు, సామాజిక బాధ్యత పట్ల కళాశాల అంకితభావాన్ని చాటిచెప్పే ఈ అవార్డుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద వేణుగోపాలరావు కృతజ్ఞతలు తెలిపారు. ఆసియా పసిఫిక్ ఎడ్యుకేషన్ అండ్ టెక్నాలజీ (ఏపీఈటీఏ) ఇంజినీరింగ్ కళాశాలల్లోని సౌకర్యాలు, బోధనా పద్ధతులు, సామాజిక కార్యకలాపాలు, విద్యార్థులకు ఉద్యోగావకాశాల ఆధారంగా అంచనా వేస్తుందని వివరించారు. ఎన్‌బీఏ, న్యాక్‌ల గుర్తింపు, వివిధ పరిశ్రమలు, పరిశోధనా సంస్థలతో సహకారం, జాతీయ, అంతర్జాతీయ పోటీలు, ప్రాజెక్టుల్లో పాల్గొనడం, గ్రామీణాభివద్ధి, పర్యావరణ అవగాహనకు తోడ్పాటు వంటి కళాశాల సాధించిన కొన్ని విజయాలను వివరించారు. సదస్సుకు హాజరైన విద్యార్థుల్లో ఒకరైన కిరణ్ కుమార్ తన అనుభవాన్ని పంచుకుంటూ కళాశాలకు కృతజ్ఞతలు తెలిపారు. నిపుణుల నుంచి నేర్చుకోవడానికి, వివిధ కళాశాలలకు చెందిన ఇతర విద్యార్థులతో సంభాషించడానికి ఇదొక గొప్ప అవకాశమని అన్నారు. నాకు టెక్నికల్ స్కిల్స్ మాత్రమే కాదు లైఫ్ స్కిల్స్ కూడా ఇచ్చిన సెయింట్ ఆన్స్ భాగమైనందుకు గర్వంగా ఉంది. మార్గదర్శకత్వం, ప్రోత్సాహానికి మా ప్రిన్సిపాల్, అధ్యాపకులు, యాజమాన్యానికి ధన్యవాదాలు" అన్నారు.



అవార్డును అందుకుంటున్న దృశ్యం



జనభాగదారి నిర్వహిస్తున్న దృశ్యం

పిల్లల సంపూర్ణ వికాసమే జన భాగిదారి ఉద్దేశం

ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పుష్పవల్లి

ప్రజాశక్తి-వేటపాలెం: మండలంలోని అక్కయ్యపాలెం పంచాయతీ సిదుర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం జనభాగిదారీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సజా పుష్పవల్లి మాట్లాడుతూ మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు ఐదు సూత్రాలను చేపడుతున్నట్లు వివరించారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలు పంపించి శారీరక మానసిక ఎదుగుదలకు, సంపూర్ణ ఆరోగ్యానికి సహకరించాలని కోరారు. ఇందుకోసం ప్రభుత్వ చేపడుతున్న చర్యలను వివరించారు. పిల్లల ఎదుగుదలకు మూడు నుంచి ఆరు సంవత్సరాలు కీలకమని అన్నారు. భవన నిర్మాణానికి పునాది ఎటువంటిదో, పిల్లల సంపూర్ణ వికాసానికి మూడు నుంచి ఆరు సంవత్సరాలు అంత కీలకమైనవని అన్నారు. ఆటపాటలతో విద్య నేర్పుతామని, అన్ని రకాల విటమిన్లతో కూడిన ఆహారాన్ని అందిస్తామని వివరించారు. ఈ సందర్భంగా తల్లులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నీరజ, పాపమ్మ, బుజ్జమ్మ, లతారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ బాలసుబ్రహ్మణ్యం

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-వేటపాలెం: ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ మీడియంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను బిబిహెచ్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పి బాలసుబ్రమణ్యం అభినందించారు. బుధవారం కళాశాల ఆవరణలో విద్యార్థులు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాల 2022-23 సంవత్సరంలో జూనియర్ ఇంటర్ ఎంపిసి ఇంగ్లీష్ మీడియంలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించారు. టి ప్రవల్లిక 462/470, ఎం యమునశ్రీ 457/470, ఎం శ్రావ్య శ్రీలక్ష్మి 445/470, పి కాశి 443/470 మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాల కమిటీ జాయింట్ సెక్రటరీ, ఇన్‌ఛార్జి సెక్రటరీ చల్లా వాసుదేవరావు, అధ్యాపకులు అభినందించారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కనిగిరి: కనిగిరి పట్టణంలోని మహావీర్ చిన్నపిల్లల హాస్పటల్‌లో ఇస్కాన్ సెంట్రల్ కమిటీ మెంబర్ గుత్తి శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డాక్టర్ సుబ్బారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఇస్కాన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మదర్‌సేవాసమితి అధ్యక్ష కార్యదర్శులు రసూల్, పసుపులేటి అరుణోధర్, మానవతా అధ్యక్షుడు సోమిశెట్టి శ్రీనివాసులు, దేవకి సుబ్రమణ్యం, వాగిచెర్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరు వెంకటేశ్వర్లు, ఆర్ఎంపీ వైద్యులు పచ్చవ చంద్రశేఖర్, ద్రోణాదులు చెంచులు, నారాయణ, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సుబ్బారావు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

'ఫ్యాషన్ ప్లస్' 100 సిసి బైకు ఆవిష్కరణ

ప్రజాశక్తి-మార్కాపురం

నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రూప ుదిద్దుకున్న హీరో కంపెనీకి చెందిన 'ఫ్యాషన్ ప్లస్' స్టైలిష్ ఫర్ ఎవర్ బైక్‌ను మార్కాపురం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె.మాధవరావు బుధవారం ఆవిష్కరించారు. మార్కాపురం లోని కాలేజి రోడ్డులో నున్న హీరో షోరూమ్‌లో షోరూం అధినేత జి.రమణారెడ్డి అధ్యక్షతన బైకును మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ మాధవరావు మాట్లాడుతూ మార్కెట్‌లో రోజు రోజుకు వినియోగదారులను ఆకర్షించే విధంగా బైక్‌లు కొత్త మోడల్స్‌లో వస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ హీరో ఫ్యాషన్ ప్లస్ స్టైలిష్ ఫర్ ఎవర్ 100 సిసి బైక్ ఎంతో ప్రత్యేకత సంతరించుకున్నదని కొనియాడారు. హీరో షోరూమ్ డీలర్ రమణారెడ్డి మాట్లాడుతూ అనేక ఫ్యూచర్స్ తిరిగి మార్కెట్‌లోకి వచ్చినప్పటికీ ఫ్యాషన్ ప్లస్ స్టైలిష్ ఫర్ ఎవర్ మోటార్ బైక్ కు వినియోగారుల నుంచి మంచి స్పందన లభించడం ఆనందంగా వుందన్నారు. ఈ బైక్ మంచి మైలేజి ఇస్తుందన్నారు.


బైకును ఆవిష్కరిస్తున్న మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్

పెద్దదోర్నాల : పెద్దదోర్నాలలోని హీరో షోరూంలో మార్కెట్‌లోకి నూతనంగా విడుదలైన హీరో ఫ్యాషన్ ప్లస్ బైకును ఎస్ఐ శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షోరూం అధినేత గోపి, అంబటి వీరారెడ్డి, భట్టు సుధాకరరెడ్డి

'సమస్యల పరిష్కారానికే 'గడప గడపకూ'

వరికూటి అశోక్‌బాబు

ప్రజాశక్తి-సింగరాయకొండ

సమస్యల పరిష్కారానికే గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని సోమరాజుపల్లి బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సచివాలయం వద్ద ప్రజలు, అన్ని శాఖల అధికారులతో ఆయన మాట్లాడారు. సోమరాజుపల్లి పంచాయతీలో వచ్చిన సమస్యలను అధికారులు సమన్వయం చేసుకొని పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను పూర్తి చేస్తామన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ముగిసిన సందర్భంగా సోమరాజు పంచాయతీ రూ. 20 లక్షల మంజూరు అవుతాయని తెలిపారు. ఆ నిధులను కాలువల నిర్మాణం, తాగునీటికి పథకాలకు వినియోగించుకోవాలన్నారు.


గడప గడపకూలో అశోక్‌బాబు


గడపగడపకూలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

అనంతరం అశోక్‌బాబును గ్రామస్తులు సన్మానించారు. ఈ క్రమంలో ఎంపిపి కట్ట శోభారాణి, వైఎస్ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి, యన్నాబత్తిన వెంకటేశ్వర రావు, డాక్టర్ యన్నాబత్తిన కార్తీక్, పిట్ట బ్రహ్మయ్య, షేక్‌సుల్తాన్, తన్నీరు సుబ్బారావు, ముల్లపూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

కొనకనమిట్ల : పేదల సంక్షేమమే ధ్యేయమని ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని వాగుమడుగు గ్రామ సచివాలయం పరిధిలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకూ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, సర్పంచి బుదాల కమలాకర్, ఎంపిటిసి కోటయ్య, ఎస్‌సిసెల్ అధ్యక్షుడు కోటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, దిబ్బారెడ్డి, గవినిపాడు సర్పంచి వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మినీ పార్కు ఏర్పాటుకు రూ.1.5 కోట్లు మంజూరు

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

స్థానిక పుల్లలచెరువు రోడ్డు నుంచి మిల్లంపల్లి పంచాయతీ పరిధిలోని జంగాలపల్లిలోని సిఎం రోడ్డుకు వెళ్లేందుకు రాళ్లవాగుపై నిర్మించిన బ్రిడ్జి ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. పుల్లలచెరువు రోడ్డులో రాళ్లవాగుపై సురేష్ వారధి పేరుతో నిర్మించిన బ్రిడ్జిని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ గతంలో పుల్లలచెరువు నుంచి ప్రజలు సిఎం రోడ్డుకు వెళ్లాలంటే చాలా దూరం వెళ్లాల్సి వచ్చేదన్నారు. బ్రిడ్జి నిర్మాణంతో ఆ దూరం తగ్గిందన్నారు. ఇది ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సురేష్ వారధి వద్ద రాళ్లవాగుపై గ్రీన్ బెల్ట్ ఏరియా సహకారంతో మినీ పార్కు నిర్మించేందుకు రూ.1.5 కోట్లు నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. మినీ పార్కు ఏర్పాటు చేయడం ద్వారా అందరికీ ఉపయోగపడుతుందన్నారు. యర్రగొండ పాలెం పట్టణానికి అన్ని రకాల వసతులు కల్పించేందుకు


సురేష్ వారధిని ప్రారంభిస్తున్న మంత్రి

కృషి చేయనున్నట్లు తె లి పా రు . యర్రగొండపాలెన్ని మోడల్ నియోజక వర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచి రామావత్ అరుణాబాయి, కొత్తమాసు సురేష్, మొగల్ కరిముల్లా బేగ్, కొత్తమాసు కృష్ణయ్య, పుల్లలచెరువు మండల కన్వీనర్ బివి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులను అభినందిస్తున్న కెవిఆర్

నీట్‌లో మెరిసిన 'స్టార్‌లైట్'

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నీట్ ఫలితాలలో కెవిఆర్ స్టార్ట్ లైట్ నీట్ అకాడమీ విద్యార్థులు మెరిశారు. భవ్య, బాబు శ్రీమాన్ రాష్ట్ర స్థాయిలో 570 మార్కులతో జిల్లా మొదటి స్థానంలో నిలిచి సత్తా చాటారు. లలిత 560 మార్కులతో ఉత్తమ స్థానంలో నిలిచింది. మరో ముగ్గురు విద్యార్థులు 550కి పైగా మార్కులు సాధించారు. ఎపిఇఎపి సెట్‌లో బాబు శ్రీమాన్ 612 స్టేట్ ర్యాంకు సాధించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు అభినందన సభ నిర్వహించారు. సభలో కెవిఆర్ స్టార్ట్ లైట్ అకాడమీ అధినేత కెవిఆర్ మాట్లాడుతూ అకాడమీ ప్రారంభించిన ఐదేళ్ల కాలంలో అకాడమీ ద్వారా 250 మందికి పైగా విద్యార్థులు డాక్టర్ల సీట్లు సాధించారన్నారు. విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడానికి సహకరించిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

ఎపి ఇఎపి సెట్‌లో

'శ్రీ సరస్వతి' విద్యార్థికి 770 ర్యాంకు

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

ఎపి ఇఎపి సెట్ 2023 పరీక్షా ఫలితాలలో శ్రీ సరస్వతి విద్యా సంస్థల విద్యార్థి కె.విష్ణు మాధవ్ 770 ర్యాంకు సాధించాడు. అదేవిధంగా డి. మారుతి ప్రియ 2.821 ర్యాంకు, కె.నితీష్ రెడ్డి 3,215 ర్యాంకు, ఎన్. వెంకట నవీన్ కుమార్ 3,465 ర్యాంకు, ఎస్‌కె.కౌషర్‌జాన్ 4911 ర్యాంకు సాధించాడు. 5,000 లోపు ర్యాంకులను ఐదుగురు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో తమ విద్యాసంస్థలకు గుర్తింపు తీసుకురావడానికి సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాసంస్థల డైరెక్టర్లు ఎ. గణేష్ రెడ్డి, ఎ.గంగా శంకర రెడ్డి, సిఇఒ ఎనవి సురేష్, డీన్స్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ ప్రతిభ విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు

ఎపి ఇఎపి సెట్‌లో శ్రీ ప్రతిభ విద్యా సంస్థల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఇంజినీరింగ్ విభాగంలో చేగొండి మదన్ కుమార్ 87.71 మార్కులతో స్టేట్ 2,583వ ర్యాంకు, సింగనబోయిన రంగ 3739 ర్యాంకు సాధించారు. గుజ్జుల అంకి రెడ్డి స్టేట్ 4974 వర్యాంకు సాధించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులందరూ కౌన్సిలింగ్‌కు అర్హత సాధించినట్లు విద్యాసంస్థల యాజమాన్యం తెలియజేసింది. ఈ ఫలితాలను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను శ్రీ ప్రతిభ విద్యా సంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సిఇఒ జయప్రకాష్ నారాయణ్ ప్రత్యేకంగా అభినందించారు.


సరస్వతి విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

ఉమా మహేశ్వర విద్యార్థుల ప్రతిభ

ఎపి ఇఎపి సెట్‌లో ఉమామహేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఇంజినీరింగ్ విభాగంలో బి.భవాని 7,470 ర్యాంకు, ఆర్.హేమలత 12.648 ర్యాంకు, ఆర్.లలిత కుమారి 12,853 ర్యాంకు, డి.వెంకట లోకేష్ 13,698 ర్యాంకు, ఎం.వైష్ణవి 15,744, వై.బాలనాగేంద్ర రెడ్డి 16,126, ఎం.రాధిక 17,339, డి.చందన 18,264, ఎల్.అనూష 19,326, డి.వైష్ణవి 29,741, ఎ.నాగ సుకుమారన్ 21,766, జి.శ్రీహరి 23,250, పి.లక్ష్మీ ప్రకాష్ 24,181, ఎ.వసంత 24,840, ఎస్.సాత్విక్ 25,524, బిజ సాయి నివేదిత 26,138, పి.మైత్రేయి 30,963 ర్యాంకులు సాధించారు. అగ్రి కల్చర్ విభాగంలో జి.త్రిష 4,066, డి.గాయత్రి 6482 ర్యాంకులు సాధించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఉమా మహేశ్వర జూనియర్ కళాశాల డైరెక్టర్లు సి.మల్లేశ్వరరావు, సి.విజయలక్ష్మి అభినందించారు.


ఉమామహేశ్వర విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్